# (01T/02T)

**<u>ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష – 2021 మాదిరి ప్రశ్న పత్రం</u>**

**ప్రథమ భాష – తెలుగు**

**(పార్ట్ A & B)**

**సమయం : 3 గం.15 ని.లు** **మార్కులు : 80**

**సూచనలు:**

i) జవాబులు రాయడానికి ముందు 15 ని॥లు ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోండి.

ii) పార్ట్- 'ఏ' లో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను జవాబు పత్రంలో రాయండి.

iii) పార్ట్ – 'బి' లో ఇచ్చిన అన్ని ప్రశ్నలకు జవాబులను అందులోనే రాసి పార్ట్ – ఏ జవాబు పత్రముతో జతచేయండి.

## <u>పార్ట్ – A</u>

**సమయం: 2గం. 45 ని.లు** **మార్కులు: 60**

**I. అవగాహన-ప్రతిస్పందన - 20 మార్కులు**

**(అ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 X 1= 5**

పంచవటిలో జీవనం ప్రశాంతంగా గడుస్తున్నది. ఒకనాడు శ్రీరాముడు పురాణకథా ప్రసంగంలో ఉన్నాడు. అంతలో శూర్పణఖ అనే రాక్షసి వచ్చింది. ఈమె రావణాసురుని చెల్లెలు. శ్రీరాముని సౌందర్యానికి ముగ్ధురాలయింది. తనను చేపట్టమన్నది. తమ మధ్య అడ్డుగా ఉన్న సీతాలక్ష్మణులను చంపి తింటానన్నది. శ్రీరాముడు పరిహాసంగా లక్ష్మణుని వద్దకు వెళ్ళమన్నాడు. లక్ష్మణుడు తాను అన్న దాసుడనని, తనతో ఉంటే శూర్పణఖ కూడా దాస్యం చేయాల్సి వస్తుందని అందుకే శ్రీరాముని చేరడమే సబబని సమాధానమిచ్చాడు. శ్రీరాముని వైపు తిరిగింది శూర్పణఖ. సీత ఉండడంవల్లనే తనను నిరాకరిస్తున్నాడని అట్టుడికిపోయింది. సీతాదేవిని అడ్డు తొలగించుకోవాలని ఆమెపై దాడికి దిగింది.

**ప్రశ్నలు :-**

1. లక్ష్మణుడు శూర్పణఖతో ఏమన్నాడు?
2. శూర్పణఖ ఎవరు?
3. సీతారామ లక్ష్మణులు ఎక్కడ ఉన్నారు.?
4. శూర్పణఖ సీతాదేవిపై దాడికి దిగడానికి కారణం ఏమిటి?
5. ఈ పేరాకు ఒక శీర్షిక పెట్టండి.

**(ఆ) కింది వాటిలో ఏదైనా ఒక దానికి జవాబివ్వండి. 1 X 10=10**

6. కారే రాజులు ............................ భార్గవా!

   పద్యాన్ని పూరించి భావం రాయండి.

7. నీ యొడిలోన పెంచితివి ................... మాతరో!

   పద్యాన్ని పూరించి భావం రాయండి.

8. **కింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి.**

   భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెం
   డవ పుష్పంబు దయాగుణం, బతివిశిష్టం బేకనిష్ఠా సమో
   త్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యో
   గ విధానం బవిలేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా!

**(ఇ) కింది పేరాను చదువండి. ఐదు ప్రశ్నలు తయారుచేయండి. 5 X 1=5**

భారతదేశ ప్రథమ మహిళా ఐ.పి.ఎస్. అధికారిని కిరణ్‌బేడి. ఆమె మిజోరం డి.ఐ.జి.గా, ఛండీఘడ్ గవర్నర్ సలహాదారుగా, మాదక ద్రవ్య వస్తువుల నియంత్రణశాఖ సర్వోన్నత అధికారిగా ఖ్యాతి పొందింది. 'ఐ.డేర్.', 'ఇట్స్ ఆల్‌వేస్ పాజిబిల్' అనే పేరుతో ఆత్మ కథలు రాసింది. జోసఫ్ బ్యూన్ అవార్డు, ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకున్నది. నవ్య జ్యోతి ఇండియా విజన్ ఫౌండేషన్ అనే వెబ్‌సైటును స్వయంగా ప్రారంభించి, పోలీసులు చేపట్టని కేసుల విషయంలో సహకరిస్తుంటుంది.

9. ______________________________

10. ______________________________

11. ______________________________

12. ______________________________

13. ______________________________

**II. వ్యక్తీకరణ-సృజనాత్మకత - 40 మార్కులు**

**(అ) కింది ప్రశ్నలలో ఏవైనా మూడు ప్రశ్నలకు నాలుగు నుండి ఐదు వాక్యాలలో జవాబులు రాయండి. 3 X 4=12**

14. 'దానశీలము' పాఠం రాసిన కవి గురించి తెలుపండి.

15. 'తెలంగాణ భీష్ముడు' గా ప్రసిద్ధి పొందిన రచయిత ఎవరు? ఆయన గురించి రాయండి.

16. 'బతకడమే భారమైనప్పుడు కూడా తెలుగుదనాన్ని కోల్పోలేదు' అన్న కవి మాటల్లోని ఉద్దేశం ఏమిటి?

17. "ఎటువంటి వారిని 'నరరూప రాక్షసులు' అనవచ్చు." ఎందుకు?

18. 'సొంత కాళ్ళమీద నిలబడాలంటే చదువొక్కటే మార్గం'. దీనిపై మీ అభిప్రాయం తెలుపండి.

19. 'యుగాంతం' కథకు ఆ పేరు ఎట్లు సార్థకతను చేకూర్చిందని రచయిత భావించాడు.

**(ఆ) కింది వాటిలో ఏవైనా మూడు ప్రశ్నలకు పది వాక్యాల్లో జవాబులు రాయండి. 3 X 7=21**

20. 'పదవులు, సంపదలు, శరీరాలు శాశ్వతం కాదు. కీర్తి మాత్రమే శాశ్వతం'. దానశీలము పాఠం ఆధారంగా దీనిని సమర్థిస్తూ రాయండి.

21. దాశరథి కీర్తించిన తెలంగాణ ప్రజల వీరత్వాన్ని మీ సొంతమాటల్లో వివరించండి.

22. 'స్వీయ రాష్ట్రం సిద్ధించింది గనుక ఇక జాతి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలి'. అన్న సంపాదకుడి వ్యాఖ్యను వివరించండి.

23. భాగ్యరెడ్డివర్మ ఆదిహిందువుల నమ్మకాన్ని పొందడానికి గల కారణాలు వివరించండి.

24. 'శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఆదర్శనీయం' అని ఎందుకంటారు?

25. 'రామాయణం పఠనీయగ్రంథం' ఎందుకో వివరించండి.

**(ఇ) కింది ప్రశ్నల్లో ఒక దానికి జవాబు రాయండి. 1 X 7=7**

26. ఎవరైనా ఒక కళాకారుడిని ( నటుడు/గాయకుడు/డాన్సర్ /చిత్రకారుడు మొదలైన వారిని) ఇంటర్వ్యూ చేయడానికి 'ప్రశ్నావళి'ని రూపొందించండి.

27. శతకపద్యాల గొప్పతనం గురించి మిత్రుడు /మిత్రురాలికి 'లేఖ' రాయండి.

28. గోల్కొండ విహారయాత్రకు వెళ్ళిన టీచరు విద్యార్థుల మధ్య జరిగిన చర్చను ఊహించి 'సంభాషణ' రూపంలో రాయండి.

**★The end★**

**(01T/02T)**

**<u>ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష – 2021 మాదిరి ప్రశ్న పత్రం</u>**

**ప్రథమ భాష – తెలుగు**

**(పార్ట్ B)**

**సమయం : 30 ని.లు** **మార్కులు : 20**

**సూచనలు:** 1. విద్యార్థులు జవాబులను ఈ ప్రశ్నాపత్రం లోనే నిర్దేశించిన / కేటాయించిన స్థలంలోనే రాయాలి.

2. పూర్తిచేసిన ఈ ప్రశ్నాపత్రాన్ని 'part-A' జవాబు పత్రంతో జతచేయండి.

**I. పదజాలం** **(10 మార్కులు)**

**(అ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి. 2 X 1=2**

1. ఆటపాటలు : ________________________________

2. పసిగట్టు : ________________________________

**(ఆ) కిందివాటికి సరైన సమాధానం గుర్తు (A/B/C/D) ను బ్రాకెట్లలో రాయండి. 8 X 1=8**

3. భారతదేశం <u>రమ్యమైన</u> దేశం. గీతగీసిన పదానికి అర్థంఏమిటి? ( )

A) అందం B) మందం C) మతం D) అద్దం

4. కిందివాటిలో 'ఏనుగు' అనే అర్థాన్నిచ్చే పదం ఏది? ( )

A) దండం B) అండం C) అజాండం D) వేదండం

5. పోచమ్మ గుడి దగ్గర మా ఇల్లు ఉన్నది. 'గుడి' కి సమానార్థానిచ్చే పదాలు ఏవి? ( )

A) గడి, గడియ B) దేవాలయం, లయం

C) కోవెల, దేవాలయం D) కోవెల, కొలను

6. సముద్రం, సంద్రం - వీటికి పర్యాయ పదం ఏది? ( )

A) పెన్నిధి B) వారధి C) సారధి D) జలధి

7. నిజాంను ఎదిరించిన తెలంగాణ యోధులు తెలంగాణకు విముక్తి కలిగించారు. ఆ జోదులకు వందనాలు. ఈ వాక్యంలోని ప్రకృతి వికృతులు ఏవి? ( )

A) నిజాం, తెలంగాణ B) యోధులు, జోదులు

C) విముక్తి, వందనాలు D) జోదులు, యోగులు

8. నాయనమ్మ చెప్పిన కథ నా కెంతో నచ్చింది. - 'కథ'కు వికృతి పదం ఏది? ( )

A) కదా B) కాతా C) కోత D) కత

9. తూర్పున <u>మిత్రుడు</u> ఉదయించాడు. <u>మిత్రుడు</u> మంచి పుస్తకం వంటివాడు. మిత్రుడు పదానికి గల నానార్థాలు ఏవి? ( )

A) సూర్యుడు, రవి B) స్నేహితుడు, సోపతి

C) సూర్యుడు, స్నేహితుడు D) ఏవీకావు

10. ముల్లోకాలను ఆక్రమించినవాడు. ఈ వ్యుత్పత్తికి పదం ఏది? ( )

A) త్రినేత్రుడు B) త్రివిక్రముడు C) త్రిలోచనుడు D) త్రిమూర్తులు

## II. వ్యాకరణం (10 మార్కులు)

**(ఇ) కిందివాటికి సరైన సమాధానం గుర్తు (A/B/C/D) ను బ్రాకెట్లలో రాయండి. 10 X 1=10**

11. కిందివాటిలో సవర్ణదీర్ఘసంధికి ఉదాహరణ ( )

A) వర్షోశనము B) వర్షేశనము C) వర్షాశనము D) వర్షూశనము

12. త్రికములు అనగా .... ( )

A) ఏ, ఓ, అర్ B) ఒ, ఓ, ఔ C) ఎ, ఏ, ఐ D) ఆ, ఈ, ఏ

13. రామబాణం – విగ్రహవాక్యం ( )

A) రాముని వలన బాణం B) రాముని కొరకు బాణం

C) రాముని చేత బాణం D) రాముని యొక్క బాణం

14. కిందివాటిలో 'రుగాగమ సంధి' పదం ( )

A) వారాలు B) కారాలు C) మిరియాలు D) నాయకురాలు

15. కిందివాటిలో ద్విగు సమాసం ( )

A) దశదిక్కులు B) నాలుగు రోజులు

C) రెండు నెలలు D) అన్నీ

16. 'ఛేకానుప్రాసము' లక్షణం ( )

A) హల్లుల జంట అర్థభేదంతో అవ్యవధానంగా రావడం

B) హల్లుల జంట అర్థభేదంతో వ్యవధానంగా రావడం

C) అచ్చుల జంట అర్థభేదంతో అవ్యవధానంగా రావడం

D) అచ్చుల జంట అర్థభేదంతో వ్యవధానంగా రావడం

17. విషయాన్ని ఉన్నదానికంటే ఎక్కువ చేసి చెప్పడం ( )

A) స్వభావోక్తి B) ఉత్ప్రేక్ష C) అతిశయోక్తి D) ఉపమ

18. చంపకమాల పద్యంలో యతిస్థానం ( )

A) 10వ అక్షరం B) 11వ అక్షరం C) 13వ అక్షరం D) 14వ అక్షరం

19. 'స-భ-ర-న-మ-య-వ' అనే గణాలు కలది ( )

A) ఉత్పలమాల B) మత్తేభం C) శార్దూలం D) చంపకమాల

20. రవి ఇంటికి వెళ్ళి అన్నం తిన్నాడు. (ఇది ఏ వాక్యం ) ( )

A) సామాన్యవాక్యం B) సంశ్లిష్ట వాక్యం

C) సంయుక్తవాక్యం D) కర్మణి వాక్యం